నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

శంషాబాద్ రూరల్, ఆగస్టు 23 : శంషాబాద్ మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు పెద్దషాపూర్ సబ్‌స్టేషన్ ఏఈ సురేశ్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శంషాబాద్ మండలంలోని రాయన్నగూడ, నానాజీపూర్, మల్కారం, కవేలిగూడ, రామంజాపూర్, బోటిగూడ, జూకల్ గ్రామాల్లో విద్యుత్ లైన్లలో ఉన్న సమస్యలతో పాటు విద్యుత్ లైన్ల కిందున్న చెట్లను తొలగిస్తున్నట్లు తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు తొండుపల్లి, రాయల్స్ విల్లాస్,సాయివిహార్, బృదావన్ గార్డెన్,ఊటుపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు వివరించారు.

కాటేదాన్ పరిధిలో..

మైలార్‌దేవ్‌పల్లి: కాటేదాన్ విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం విధిస్తున్నట్లు విద్యుత్ అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మీగూడ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి 12.30 వరకు లక్ష్మీగూడ గ్రామం, హౌసింగ్ బోర్డు కాలనీ, ఆర్‌జీకే, వాంబే కాలనీ, బృందావన్ కాలనీ, గనేశ్‌నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

ఫీజు కట్టలేదని ఇంటర్నల్స్ రాయనివ్వలేదు..

హిమాయత్‌నగర్,ఆగస్టు23: కాలేజీ ఫీజు కట్టలేదని ఓ విద్యార్థికి ఇంటర్నల్ పరీక్ష రాసేందుకు కాలేజీ యజమాన్యం అనుమతి ఇవ్వలేదు. బషీర్‌బాగ్‌లోని అవినాష్ కామర్స్ కాలేజీలో శివ బాలాజీ బీకాం కంప్యూటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. శుక్రవారం ఇంటర్నల్ పరీక్ష ఉండటంతో అతడి కాలేజీకి వెళ్లగా కాలేజీ యాజమాన్యం ఫీజు చెల్లిస్తేనే పరీక్షకు అనుమతి ఇస్తామని చెప్పారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులకు తెలుపగా కాలేజీకి వచ్చి కాలేజీ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. అయిన్నటికీ ఫీజు చెల్లించాలని చెప్పడంతో కాలేజీపై చర్యలు తీసుకోవాలని కోరుతూ శివ బాలాజీ తన తల్లిదండ్రులతో కలిసి ఉన్నత విద్యా మండలిలో ఫిర్యాదు చేశాడు.

పారదర్శకంగా వివరాలు సేకరించాలి

● కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ముఖ్య సలహాదారు దేవాజిత్ కౌండ్

వ్యవసాయ యూనివర్సిటీ, ఆగస్టు 22: దేశంలోని ఆయా రాష్ట్రాల సమాచారం పారదర్శకంగా సేకరించాల్సిన బాధ్యత మనపై ఉందని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ ముఖ్య ఆర్థిక వ్యవహారాల సలహాదారు దేవాజిత్ కౌండ్ అన్నారు.శుక్రవారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ ప్రొ.జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన, కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ పథకంలో పనిచేస్తున్న అధికారులకు అవగాహన రెండో రోజు ముగింపు సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలోని అనేక రాష్ట్రాలలో ఇప్పటికీ మూస పద్ధతిన వ్యవసాయం సాగుతుందని,అందుకు అనుగుణంగానే గణాంకాలు పొందుపర్చడం సరికాదన్నారు. ఆయా పంటలకు మద్దతు ధర ప్రకటించడంలో ప్రపంచంలోనే మనదేశం(భారత్) మేటి అయినా, మనకున్న వనరులకు మరింత పెంచాల్సిన బాధ్యత ఉందన్నారు.రైతులకు వివిధ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటిస్తుంచడంలో రైతుల నుంచి పంటల సాగు ఖర్చువివరాలు,ఎంత పారదర్శకంగా సేకరిస్తే రైతులకు కనీసమద్దతు ధరలో అంతే మేలు చేసినవారం అవుతామని సూచించారు. క్షేత్ర సిబ్బందితో పారదర్శకంగా వివరాలు సేకరించాల్సిన అవసరం ఉందన్నారు. పీజేటీఎస్ఏయూ రిజిస్ట్రార్ డా.రఘు రామిరెడ్డి మాట్లాడుతూ పంట సాగు ఖర్చు వివరాలు ఆ ఏడాది ఖరీఫ్,రబీ వివరాలు సేకరించి కేంద్రానికి పంపిన వాటి నుంచే కేంద్రం విడుదల చేసిన నిధులలో ప్రాధాన్యత ఉంటుందని గుర్తుచేశారు.దేశంలోని 19 రాష్ట్రాలో 8100 మంది ఉత్తమ రైతుల వివరాలు సేకరించి ,వారు ఆ ఏడాది

సమీక్ష సమావేశంలో పాల్గొన్న వివిధ రాష్ట్రాల విభాగాల అధికారులు

ఖరీఫ్,రబీలోల పంట సాగు ఖర్చులు , సాగు విధానం, పెట్టుబడులు లాభాలు తదితర వివరాలుసేకరించడం హర్షనీయమన్నారు.ఈపథకం గౌరవ సంచాలకుడు డా. సుహాసిని ఈ పథకం యొక్క నిబంధనలు, ఆచరణలో ఎదురవుతున్న సమస్యలు,ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించిన వారితో చర్చించి అభినందించారు.ప్రతి ఒక్కరూ వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఆయా రాష్ట్రాల వ్యవసాయ అధికారులతో పాటు,అక్కడ వ్యవసాయ విశ్వవిద్యాలయాలు శాస్త్రీయ, విద్యా, సమాచార సేకరణ రంగాలలో మరింత రాణిస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.ప్రాథమికంగా రైతుకు శాస్త్రవేత్తలు,వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో అండగా ఉంటే, అనతి కాలంలోనే తెలంగాణ ఫలితాలే నిదర్శనమని సూచించారు.అనంతరం జరిగిన సెషన్‌లో ఆయా రాష్ట్రాల ఫలితాలు ,ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, పంటల వివరాలు తదితర అంశాలపై సుధీర్ఘ చర్చ జరిగింది.కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు మధ్యప్రదేశ్,హర్యానా,రాజస్థాన్ ,అస్సాం,ఉత్తర ప్రదేశ్ , 12 రాష్ట్రాలో ప్రధానంగా పండించే పంటలు,వివరాలు,రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు,తదితర అంశాలపై సుధీర్ఘంగా చర్చించారు.కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్‌రెడ్డితో పాటు, దాదాపు 150 మంది అధికారులు పాల్గొని, ఆయా రాష్ట్రాల సాగు వివరాలు,ఆర్థిక పరిస్థితులు ఇప్పటికీ ఎక్కువగా సాగుచేసే పంటల వివరాలు తదితర అంశాలపై చర్చించారు.

నిమ్స్‌లో వాటర్ ఏటీఎం ప్రారంభం

ఖైరతాబాద్, ఆగస్టు 23 : సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా స్వచ్ఛంద సంస్థ, నిమ్స్ సౌజన్యంతో ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వాటర్ ఏటీఎంను డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఉచిత వాటర్ ఏటీఎం వల్ల రోగులు, వారి సహాయకులకు ఎంతో ఉపయోగపడుతుందని, 24 గంటలు శుద్ధి చేసిన నీరు అందుబాటులో ఉంటుందని తెలిపారు. సేఫ్ వాటర్ నెట్‌వర్క్ ఇండియా సంస్థ జీరో వేస్టేట్ టెక్నాలజీతో నీటి శుద్ధత ప్రమాణాలు పాటించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ అసిస్టెంట్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ చరణ్, డాక్టర్ సల్మాన్, మీడియా రిలేషన్ అధికారి సత్య గౌడ్, స్వచ్ఛంద సంస్థ ఆపరేషన్ హెడ్ శంకర్ లాల్ బత్రా, మల్లికార్జున్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

వాటర్ ఏటీఎంను ప్రారంభించిన డైరెక్టర్ డాక్టర్ బీరప్ప

గుంతల పూడ్చివేత

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 23: వర్షాలకు గుంతల మయంగా మారిన రోడ్లకు ట్రాఫిక్ పోలీసులు మరమ్మతులు చేయించారు. మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తాలో రోడ్డుపై గుంతలు ఏర్పడటంతో శుక్రవారం రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ ఏఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న ప్రమీల ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా గోతులను పూడ్చివేయించారు. సిమెంట్ మిశ్రమంతో ఏర్పడిన గోతులను పూడ్చి వాహనదారుల ఇబ్బందులను పరిష్కరించారు. కురుస్తున్న వర్షాలకు మైలార్‌దేవ్‌పల్లి చౌరస్తాలో భారీగా గుంతలు ఏర్పడ్డాయి. దీంతో ట్రాఫిక్ స్తంభించి వాహనదారులు, ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. విషయాన్ని గ్రహించిన ఏఎస్ఐ ప్రమీల ట్రాఫిక్ సిబ్బందితో కలిసి గుంతలను పూడ్చి వేసి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. సమస్యను పరిష్కరించడంతోప్రజలు ఆమెను అభినందించారు.

గుంతలను పూడ్చివేయిస్తున్న ఏఎస్ఐ ప్రమీల

పాఠశాల స్థలాన్ని కాపాడాలని వినతి

శంషాబాద్ రూరల్, ఆస్టు 23 : ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని కాపాడాలని కోరుతూ శుక్రవారం మదన్‌పల్లి కొత్తతండా గ్రామస్తులు, యువకులు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ శంషాబాద్ మండలంలోని మదన్‌పల్లి కొత్తతండా ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని గ్రామ మాజీ సర్పంచ్ దేవానాయక్ విక్రయించినట్లు ఓ వ్యాపారస్తుడు కొనుగోలు చేసినట్లు చెబుతూ స్థలాన్ని ఆక్రమిస్తున్నారని వివరించారు. భూములు అమ్మిన విధంగా ప్రభుత్వ పాఠశాల స్థలాన్ని విక్రయించడం ఏమిటని ప్రశ్నించారు. గతంలో అదే గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ భూములను అమ్మిసొమ్ము చేసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ దేవానాయక్ పై పలు ఫిర్యాదులు చేసిన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో ఏకంగా పాఠశాల స్థలాన్ని అమ్మిన్నట్లు ఆరోపించారు. ఎమ్మెల్యేకు వివరించినట్లు తెలిపారు.

ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు వినతి పత్రం అందజేస్తున్న మదన్‌పల్లి కొత్తతండా గ్రామస్తులు

హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్‌గా మల్లారెడ్డి

వెంగళరావునగర్, ఆగస్టు 23: తెలంగాణ హ్యూమన్ రైట్స్ వైస్ చైర్మన్ గా అమీర్‌పేటకు చెందిన పైలా మల్లారెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు నియామక పత్రాన్ని సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ చైర్మన్ కుర్ర సూర్యనారాయణ ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ..మానవ హక్కులను పరిరక్షించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. తన పై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన చైర్మన్ సూర్యనారాయణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

పోగొట్టుకున్న వస్తువులు అందజేత

శంషాబాద్ రూరల్, ఆగస్టు 23 : శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ పరిధిలో కొంత కాలం క్రితం నుంచి ప్రజలు పోగొట్టుకున్న విలువైన వస్తువులపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో రంగంలోకి దిగిన శంషాబాద్ క్రైమ్ పోలీసులు సీఈఐఆర్ పోర్టల్ ద్వారా బాధితులు పొగొట్టుకున్న రూ.4లక్షల విలువైన డైమండ్ నెక్లెస్, రూ. 60వేల విలువైన రెండు మొబైల్ ఫోన్లను బాధితులకు పోలీసులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ ప్రజలు వారి విలువైన వస్తువులను జాగ్రత్తగా పెట్టుకోవాలని సూచించారు. ఒకవేల పోగొట్టుకున్న వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. వారికి సాధ్యమైనంత త్వరగా వస్తువులను అందించే విధంగా చర్యలు తీసుకుంటామని క్రైమ్ పోలీసులు తెలిపారు.

హ్యాండ్లూమ్ స్టోర్ ప్రారంభం

వెంగళరావునగర్, ఆగస్టు 23 : చేనేత చీరలు తనకెంతో ఇష్టమని ప్రముఖ గాయని సునీత తెలిపారు. శుక్రవారం జూబ్లీహిల్స్ రోడ్డు నెంబర్ 10లో ఏర్పాటు చేసిన సావిత్రీ హ్యాండ్లూమ్ స్టోర్ ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా గాయని సునీత మాట్లాడుతూ సంప్రదాయ వస్త్రధారణలో చీరకు ప్రాముఖ్యత ఉందని..మహిళలు చీరలను ఎంతగానో ఇష్టపడుతారని..చీరలు ధరించడా నికి సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. నిర్వాహకులు దామర్ల శివప్రసాద్ మాట్లాడుతూ చేతివృత్తి కళాకారులను ప్రోత్సహించడానికి తాము ఈ రెండో స్టోర్ ను ప్రారంభించామన్నారు.

చీరలను ప్రదర్శిస్తున్న ప్రముఖ గాయని సునీత

రుద్ర డైమండ్స్ జ్యువెల్లరీలో ఫ్యాషన్ షో

రుద్ర డైమండ్స్ జ్యువెల్లరీ ఫ్యాషన్ షోలో మోడల్స్, సినీతారలు తళుక్కున మెరిశారు. డైమండ్స్ ఆభరణాలు ధరించి ర్యాంప్ వాక్ చేశారు. శుక్రవారం సాయంత్రం జూబ్లీహిల్స్‌లోని రుద్ర జెమ్స్ డైమండ్స్ షోరూం ఈ ఈవెంట్‌కు వేదికైంది. ఈ సందర్భంగా మోడల్స్ బంగారు, డైమండ్ ఆభరణాలు ధరించి ఆకట్టుకున్నారు. తక్కువ ధరలకే డైమండ్ ఆభరణాలను అందుబాటులోకి తెస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.

నాలా పునర్నిర్మాణానికి రూ.14 లక్షలు మంజూరు

అధికారులకు సూచనలు చేస్తున్న కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

జూబ్లీహిల్స్,ఆగస్టు23: వరదముంపు సమస్యలు తలెత్తకుండా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని యూసుఫ్‌గూడ డివిజన్ కార్పొరేటర్ బండారి రాజ్‌కుమార్ పటేల్ సూచించారు. యుద్ధప్రాతిపదికన నాలాలు, డ్రైన్‌ల పూడికతీత.. మరమ్మతు పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు డివిజన్‌లోని లక్ష్మీనరసింహనగర్‌లో కుంగిపోయిన నాలా స్లాబ్ పునర్నిర్మాణ పనులను శుక్రవారం జీహెచ్ఎంసీ అధికారులతో, కాంట్రాక్టర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్ మాట్లాడుతూ.. వారం రోజులుగా నాలా స్లాబ్ కుంగిపోయి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడడంతో వెంటనే సమస్యను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకుని జోనల్ కమిషనర్, డిప్యూటీ కమిషనర్‌లతో ఫోన్‌లో మాట్లాడి నాలా స్లాబ్ నిర్మాణానికి రూ.14 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. డిప్యూటీ ఈఈ రామచంద్ర రాజు, ఏఈ అవినాష్, జీహెచ్ఎంసీ సిబ్బంది, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు సంతోష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ దాస్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేణుగోపాల్, నాయకులు కమ్రుద్దీన్, కాజా పాషా, అక్రమ్, హైమద్, పాల్గొన్నారు.

25న రవీంద్రభారతిలో మహనీయుల జాతర

ఖైరతాబాద్, ఆగస్టు 23 : సామాజిక న్యాయ జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 25న బీపీ మండల్ జయంతి సందర్భంగా రవీంద్ర భారతిలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5 వరకు 'మహనీయుల జాతర' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సామాజిక న్యాయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ ప్రభంజన్ యాదవ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వేడుకులకు సంబంధించిన పోస్టర్‌ను సీనియర్ జర్నలిస్టు పాశం యాదగిరితో కలిసి ఆవిష్కరించారు.

రోడ్లకు మరమ్మతులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 23: గుంతల మయంగా మారిన రోడ్లకు మరమ్మతులు చేయిస్తున్నట్లు రాజేంద్రనగర్ ట్రాఫిక్ సీఐ కిరణ్‌కుమార్ తెలిపారు. శుక్రవారం మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని దుర్గానగర్ తదితర ప్రాంతాల్లో గుంతల రోడ్లకు మరమ్మతులు చేయించారు. మట్టిని తెప్పించి రోడ్డుకు సమాంతరంగా పోయించారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

అవగాహన కల్పిస్తున్న కమిషనర్ ప్రదీప్‌కుమార్

మణికొండ, ఆగస్టు 23: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నప్పుడే ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని మణికొండ మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ అన్నారు. శుక్రవారం 8వ వార్డులోని కేంబ్రిడ్జి ప్రీ స్కూల్ అండ్ డే కేర్ స్కూల్‌లో డ్రై డే ఫ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. అదే విధంగా కాలనీలో పర్యటించి పలు అపార్ట్‌మెంట్స్ యజమానులకు దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సూచనలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు.

కవి,రచయిత మహాత్మారావుకు సన్మానం

బండ్లగూడ, ఆగస్టు 23: కవి, రచయిత, గాయకుడు మన్నె మహాత్మారావును రాజేంద్రనగర్ శ్రీ మాతా పోచమ్మ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. దేవాలయ కమిటీ అధ్యక్షుడు దుంబాల ఉమారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమంలో రాజేంద్రనగర్, బుద్వేల్, భవానీ కాలనీ, డెయిరీ ఫామ్ తదితర ప్రాంతాలకు చెందిన పలువురు ప్రముఖులు హాజరయ్యారు. మన్నె మహాత్మారావు ఇటీవల కాలంలో 12 ఆధ్యాత్మిక పుస్తకాలను రచించి వాటిలో లలిత సహస్రనామ స్తోత్రం, విష్ణు సహస్రనామ సోత్రం, లలిత త్రిషది, హనుమాన్ చాలీసా, సుందరకాండ తదితర వాటిని రచించారన్నారు. దేవాలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కొమిరె గణేశ్, కోశాధికారి రమేశ్, మాజీ అధ్యక్షుడు రాములు, సలహాదారులు యాదమ్మయాదవ్, డాక్టర్ శ్రీరాములు, డాక్టర్ జగన్మోహన్, వెంకటస్వామి తదితరులున్నారు.

సన్మానిస్తున్న మాతా పోచమ్మ దేవాలయ కమిటీ సభ్యులు

న్యాయవాదులను పట్టించుకోని ప్రభుత్వం

ఖైరతాబాద్, ఆగస్టు 23 : న్యాయవాదులను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పొన్నం దేవరాజు గౌడ్ తెలిపారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో న్యాయవాది రావోలు భాస్కర్, పూస మల్లేశ్‌తో కలిసి మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఉన్నప్పుడు అడ్వకేట్ జనరల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్ పోస్టులను కేటాయించారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత న్యాయవాదుల సమస్యలను పరిష్కరించడంలో తాత్సారం చేస్తున్నారన్నారు. ఈ నెల 25న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 7గంటల వరకు 'ఓబీసీ అడ్వకేట్స్ కన్వెన్షన్'ను నిర్వహిస్తున్నామన్నారు. ముఖ్య అతిథిగా సూరేపల్లి నంద, మాజీ అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్, బార్ కౌన్సిల్ సభ్యులు శంకర్, చెలకాని వెంకట్ యాదవ్, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జీవన్ తదితరులు హాజరవుతున్నారని తెలిపారు. కార్యక్రమానికి సంబంధించిన బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పూస మల్లేశ్, హేమలత, శంకర్, లక్ష్మిదేవి తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దేవరాజు గౌడ్, భాస్కర్

కార్డన్ సెర్చ్‌లతో నేరాల నియంత్రణ

వాహనాల తనిఖీలు చేపడుతున్న పోలీసులు

మైలార్‌దేవ్‌పల్లి, ఆగస్టు 23: నేరాలను నియంత్రించేందుకు కార్డన్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నామని రాజేంద్రనగర్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం రాత్రి మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని లక్ష్మీగూడ రాజీవ్ గృహకల్పలో రాజేంద్రనగర్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్‌ను నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు, సరైన పత్రాలు లేని 27 ద్విచక్రవాహనాలను పోలీసులు సీజ్ చేశారు. అలాగే 36 లీటర్ల విస్కీ బాటిల్స్, 16.26 లీటర్ల బీర్లు, 12 గ్యాస్ సిలిండర్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. కార్డన్ సర్చ్‌లో భాగంగా నిర్వహించిన వాహనాల తనిఖీల్లో ఐదు మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. ఈ సందర్భండా డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మాట్లాడుతూ నేరాలు అదుపు చేయడంలో ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందించాలన్నారు. ఎప్పటికప్పుడు కార్డన్ సెర్చ్‌లను నిర్వహించి అసాంఘిక కార్యకలాపాలు కాకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నామన్నారు. మైలార్‌దేవ్‌పల్లి ఇన్‌స్పెక్టర్ నరేందర్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు ఉచిత బస్సు పాస్‌లు అందజేత

విద్యార్థులకు బస్సు పాస్‌లను అందజేస్తున్న రామకృష్ణారెడ్డి

మణికొండ, ఆగస్టు 23: విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకోవాలని మణికొండ మున్సిపాలిటీ నాయకుడు రామకృష్ణారెడ్డి అన్నారు. మండల పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఆయన ఉచిత బస్సు పాస్‌లను అందజేశారు. ఆయన మాట్లాడుతూ నార్సింగి, షేక్‌పేట్ తదితర ప్రాంతాల నుంచి మణికొండలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునేందుకు విద్యార్థులు వస్తుంటారన్నారు. మణికొండ మండల పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు కావాల్సిన ఆర్టీసీ ప్రయాణం 227 బస్సు పాస్‌లను ఒక్కో విద్యార్థికి పాస్‌కు 60 రూపాయల చొప్పున తన సొంత డబ్బులతో అందించినట్లు రామకృష్ణారెడ్డి తెలిపారు. విద్యార్థులు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాల్ని కల్పించి రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్, సీఆర్‌సీ ఇన్‌చార్జి ధర్మేందర్, పాఠశాల ఇన్‌చార్జి శోభాలతో కలిసి బస్సు పాస్‌లను అందజేశారు. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బుద్దోళ్లు శ్రీరాములు, శ్రావణ్, గంగాధర్, ఆరిఫ్ తదితరులున్నారు.

కాంట్రాక్టు కార్మికులను పర్మినెంట్ చేయాలి

హిమాయత్‌నగర్,ఆగస్టు 23: రాష్ట్ర వ్యాప్తంగా టూరిజం సంస్థలో 23 ఏండ్లుగా కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేసే కార్మికులను పర్మినెంట్ చేయాలని తెలంగాణ టూరిజం కార్పొ రేషన్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బు రాజమౌళి,రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు సాంబశివరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారమయ్యేందుకు చొరవ తీసుకోవాలని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజాను కలిసి విన్నవించినట్లు వారు తెలిపారు.

మగువల మనస్సు దోచేస్తున్న ఆభరణాలు

అలంకారంలో మెరిసిపోవాలని మగువలు ఆరాటపడుతుంటారు. జ్యువెల్లరీ వరల్డ్ ఎగ్జిబిషన్ శుక్రవారం బంజారా హిల్స్ లోని హోటల్ తాజ్ కృష్ణలో ఏర్పాటైంది. ఆదివారం వరకు మూడ్రోజుల పాటు అందుబాటులో ఉంటుందని నిర్వాహకురాలు సోనియా చావ్లా తెలిపారు. –వెంగళరావునగర్, ఆగస్టు 23

మద్యం బాటిల్‌ను తన్నడంతో గాయాలు

వెంగళరావునగర్, ఆగస్టు 23 : తాగిన మైకంతో మద్యం బాటిల్ ను కాలుతో తన్ని గాయపడ్డాడో మందుబాబు. పోలీసులు కథనం ప్రకారం.. రహ్మత్ నగర్ కు చెందిన వర్షిత్ అలియాస్ సోను శుక్రవారం అర్ధరాత్రి మందేశాడు. ఆ మత్తులోనే స్నేహితడిని డ్రాప్ చేసేందుకు వెళ్లాడు. రోడ్డు పై ఓ క్వార్టర్ బాటిల్ ను తన్నడంతో కాలి నరం తెగి రోడ్డంతా రక్తం చిందింది. రహ్మత్ నగర్ రోడ్డు పై రక్తపు మడుగులా ఉండటంతో హత్య జరిగిందనే వ